
ప్రేమా
ద్వేషమూ

మంచి చెడ్డలు ఎవరికివారు నిర్ణయించుకోవలసినవి. ఒకరు చెప్పగా తెలుసుకోగలిగినవి కావు. ఒకరు చెప్పగలిగేవీ కావు. ఎవరి మంచి చెడ్డలకు వారే బాధ్యులు. మరొకరి మంచి చెడ్డలుకూడా చూడవలసినవారి బాధ్యత మరీ గొప్పది. తెలుసుకోనక పోవడం జీవితంతో చెలగాటం ఆడడం.

'అబ్బబ్బ! ఈ పుస్తకాలూ అవీ ఒక పద్ధతిలో ఉండవుగదా! చక్కగా, అందంగా అమర్చుకోవటమే లేదు. ఏం మనుష్యులో, ఏమో?' భర్త గది సర్దుతూ అతని పుస్తకాలూ అవీ వరసగా పేర్చుతూ తనలో తనే అనుకుంటూంది కళ్యాణి.

కళ్యాణికి ఇరవై మూడు సంవత్సరాలవయస్సు. తల్లి, తండ్రీ లేరు. మేనత్తే ఆమెను పెంచింది. పెద్ద అందకత్తె కాకపోయినా అనాకారిమాత్రం కాదు. ఆరు నెలల్క్రితం వరాన్ని పెళ్లాడింది. వరానికి ముప్పయి ఏళ్ళ వయసుంటుంది. ఏదో ప్రైవేటు స్కూలులో పంతులు ఉద్యోగం చేస్తున్నాడు. కళ్యాణికి అతన్ని గురించి అంతే తెలుసు. ఇంకా తెలుసుకోవాలని కళ్యాణి ఎప్పుడూ ప్రయత్నించలేదు కూడాను. కారణం, వరం, భర్తగా తన నెంతో ప్రేమగా చూసుకుంటాడు. భార్యగా తానుకావలసినంతే. అట్లాగని వరం తన దగ్గర ఏదో రహస్యంగా దాచుకుంటాడని కాదు. ఏ విషయం జరిగినా తనతోటి చెప్తాడు. ఇక చెప్పకుండా మిగిలిందల్లా అతని తల్లితండ్రు లెవరో, అక్కచెల్లెళ్లెందరో అనే.

అలమారులో పుస్తకాలన్నీ సర్దిన కళ్యాణి డ్రాయరు సొరుగు లాగింది. అందులో కూడా పుస్తకాలూ, అనేకమైన కాగితాలూ ఉన్నాయి. అందులో ఉన్న పుస్తకాల పేర్లు చూస్తుంటే కళ్యాణికి నవ్వాగలేదు. స్త్రీల వ్రత కథలు, మంగళ హారతులు, అష్టోత్తరాలు, ఆంజనేయ దండకాలు, ఇంకా ఇంకా చివరికి అరేబియన్ నైట్స్ కథల వరకూ ఉన్నాయి.

'అదేదో కథలో లాగా ఎవరో ప్రియురాలు వ్రాసిన ఉత్తరాలుగాని ఉండవుగద ఇందులో!' తనలో తనే నవ్వుకుంటూ సొరుగు పూర్తిగా బయటకు లాగేసింది కళ్యాణి. పుస్తకాలన్నీ ఒక్కొక్కటే బయటపడేయ నారంభించింది.

'ఏమిటబ్బా ఈ కవరు' అనుకుంటూ ఏదో బరువుగా ఉన్న కవరుతీసింది. 'అరే!' తన కళ్లను తనే నమ్మలేనట్టు రెప్పలు టపటప లాడించి చూసింది ఆ కవరులోని నగలకేసి.

'స్కూలు మాస్టరు చేసుకునే ఈయన కిన్ని నగలు ఇట్లా కవరులో ఉంచి ఈ విధంగా డ్రాయరులో పడేసి పోయారేమిటి తనతో చెప్పనైనా చెప్పకుండా! ఇవన్నీ ఎక్కడివో? అదేదో డిటెక్టివు కథలో లాగా......ఛీ ఛీ! ఏమిటీ పాడా లోచన! ఆయన తనతో పెండ్లయిన కొత్తలో ఏమన్నారు? "కళ్యాణీ! నేను నీకు ఒక విషయం గురించి మాత్రం చెప్పలేను. అదే మా ఇంటి విషయం. అమ్మా, నాన్నా అందరి గురించీ. అవసరమైనప్పుడు చెబుతాను"—అని. కానీ, ఇప్పుడు ఇంకో విషయం కూడా చెప్పలేదని తెలుస్తోంది. ఇన్ని నగలు తన దగ్గరుంచుకున్న సంగతి తనతో ఎందుకు చెప్పలేదు? తనను నమ్మలేదా? ఛీ. ఛీ! జీతంరాగానే తెచ్చి తనచేతుల్లో పోస్తారే, తనను నమ్మక పోవడమేమిటి?'

'లేకపోతే తనే ఆ నగలు పెట్టుకుంటా నంటుందేమోననా? ఏం, భార్యగా తన కామాత్రం అధికారం లేదా? అడిగాకపోతే ఆమాత్రానికే నగలన్నీ తీసేస్తానా! ఛా ఛా! అదెట్లా సంభవం? ఆయన పుస్తకాల డ్రాయరులో ఆయనకు తెలీకుండా ఆ నగలెక్కడివి?

'ఎందుకీ గందరగోళం? ఆయన రాగానే అడిగితే సరిపోతుందిగా? పోనీ, ఆయన వచ్చేవరకే...'

గబగబ దొడ్లోకి పరుగెత్తి ముఖం కడుక్కొ వచ్చింది కళ్యాణి. డ్రాయరులో పుస్తకాలూ అవీ గబగబపెట్టేసినట్లు సర్దేసి అద్దం ముందర నిలబడి తన ప్రతిబింబాన్ని చూసుకుంది. ఉన్న నగల్లో నుంచి ఒకే ఒక నెక్లేసు తీసి మెడలో వేసుకుంది.

'అరేఅప్పుడే నాలుగయిందే! ఆయన వచ్చే వేళవుతోంది!' అనుకుంటూ వంటింట్లోకి పరుగెత్తి కాఫీ కాచటంలో నిమగ్నురాలయింది.

'రోజూ స్కూలు వదిలేయగానే మంచిపిల్లాడిలా నాలుగున్నరకే ఇంటికి వచ్చే ఆయన ఇవాళ ఇంకా, అయిదున్నరయినా రా లేదేమిటి? ఓహో ఇవాళ రెండవ తారీఖు కదూ? జీతాలిస్తారేమో?' తనను తనే ప్రశ్నించుకుని, తనే జవాబు చెప్పుకుంటూంది కళ్యాణి.

వాకిట్లో సైకిలాగిన చప్పుడు విని పరుగెత్తుకువచ్చింది కళ్యాణి. "జీతం వచ్చింది, కళ్యాణీ! ఇదిగో నువ్వడిగిన చీర తెచ్చాను" అంటూ చీర పొట్లం అందించాడు వరం.

"చీర తేవడానికి వెళ్లటం వల్లనే ఆలస్యమయింది" కళ్యాణి అడక్కుండానే సంజాయిషీ చెప్పుకున్నాడు వరం.

"ఏమండీ, బాగుందాండీ?" కళ్యాణి అడిగింది.

"నువ్వు కట్టుకొని చెప్పాలి, కళ్యాణీ!" వరం జవాబిచ్చాడు.

"అబ్బ! చీరకాదండీ, నేనడిగేది! ఇదిగో ఈ నెక్లేసు."

బూటులేసు విప్పుతూన్న వరం తల పైకెత్తి, "ఆఁ!" అన్నాడాశ్చర్యంగా. రెండుక్షణాలాగి, "ఎక్కడిది, కళ్యాణీ! నా డ్రాయరులోని కవర్లోది కదూ?" అని అడిగాడు.

అంతవరకెంతో ఉత్సాహంగా ఉన్న కళ్యాణికి వరం అడిగిన విధం చూడగానే నీరసం వచ్చేసింది. ఉత్సాహం పూర్తిగా చల్లారిపోయింది.

"పోనిలెండి! మీది కనక మీరే దాచుకోండి. నే నసలే తెలివితక్కువ దాన్ని. లేకపోతే, నాకు తెలీకుండా మీరు దాచుకున్న దానిని—తెలుసుకున్నా! అని మీతో చెప్పక పోవటే—నిజంగా నా తెలివితక్కువతనం కాకపోతే?"

కళ్యాణి మాటలకు వరం మనస్సు మరీ బాధపడింది. కానీ పైకి తేలకుండా సమాధాన పరిచే ధోరణిలో "ఛీ! లేదు, కళ్యాణీ! నువ్వెట్లా అనుకుంటావని తలిస్తే నిజమే అడిగేవాడినే కాదు. ఇంతకూ నీకు ఆ నగల గురించి చెప్పక పోవటానికి కారణం నువ్వు బాధపడతావేమోనని" అన్నాడు.

"ఏమిటండీ అంత బాధపడే విషయం—అందులోనూ ఈ నగలను గురించి?" కళ్యాణి ఏదో గుర్తుకు తెచ్చుకుంటూ ఆత్రుతగా అడిగేసింది.

"చెపుతాను, కళ్యాణీ! కానీ ఇప్పుడు కాదు. రాత్రికి. చాలా పెద్ద కథలాగా ఉంటుంది" వరం మాటలు పూర్తిచేస్తుండగానే—

"ఇదుగో, కాఫీ తెస్తున్నానండీ" అంటూ వంటింట్లోకి పరుగెత్తింది కళ్యాణి.

## 2

పుచ్చపువ్వులాగా వెన్నెల కాస్తోంది. కళ్యాణీ, వరం ఆ వెన్నెట్లో ఆరు బయట మంచం మీద కూర్చున్నారు.

"చూడు, కళ్యాణీ!" వరం ప్రారంభించాడు. "డబ్బు ప్రపంచానికి మూలం. ఆ డబ్బు ఎన్ని పనులైనా చేయించగలదు. సహజంగా ఆస్తిపరులైనవాళ్ళకి డబ్బుమీద వ్యామోహం ఎంత ఉంటుందో చెప్పలేం. దానికోసం, పరిస్థితుల ప్రాబల్యంతో ఎంత మోసమైనా చేయగలరు. కానీ చివరికి తామే మోసపోయామని తెలుసుకుంటే ఏర్పడిన పగలో అమాయకులు నాశనమైపోవచ్చు. కళ్యాణీ, ఇంకో విషయం. ఒక మనిషి తన కిష్టమైన వారిని అధికంగా ప్రేమించవచ్చు. కానీ ఆ ప్రేమనే స్వార్థపరులు ఆధారంగా తీసుకుని ఇతరులపై ద్వేషంగా మార్చగలిగితే, ఆ నిర్భాగ్యులను ఎవరు రక్షించగలరు?

"విను, కళ్యాణీ! పన్నెండు సంవత్సరాల్క్రితం. అప్పుడు నాకు పద్ధెనిమిదేళ్ళు. ఎస్సెస్సెల్సీ పాసయ్యాను. కానీ, ఏమాత్రం లోకజ్ఞానంలేదు. నాకో చెల్లెలుండేది. పేరు రాధారాణి. రాధ అనే పిలిచేవాళ్ళం. అమ్మపేరు జానకమ్మ. అమ్మమ్మ కూడా ఉండేది. ఆవిడపేరు కమలమ్మ. నాన్నగారి పేరు రామనాథయ్యగారు. నిజంగా సాత్త్వికులు. మేము పెద్ద ఆస్తిపరులంకాదు. ఇంట్లో పెత్తనమంతా అమ్మమ్మది. ఆవిడ ఎంత గయ్యాళిదో మాపేటంతటికీ తెలుసు. అమ్మమ్మనుంచి అమ్మకు కూడా అబ్బింది ఆ గుణం. రాధఅంటే నాకు చెప్పలేని ప్రేమ. చెల్లెలంటే ప్రేమలేనివారు ఉంటారని ఇంత మరీ ఎక్కువగా సంపాదించే

ఎస్. టి. ఉదయ్

వాళ్ళుకూడా ఉండరేమో. రాధ మీద ప్రేమ కొద్దీ, ఇతరులెవరన్నా దాన్నేమన్నా అంటే సహించ లేక పోయేవాడిని. నేను పదేళ్ల వయస్సులో ఉండగా ఒకనాడు—అప్పటికి రాధ ఎనిమిదేళ్లది—నీళ్ళు తేవడానికి బిందె తీసుకుని చెరువుకెళ్లింది. రాధతోపాటు దాని స్నేహితురాలు సరోజ కూడా వెళ్ళింది. సరోజ నీళ్ళు ముంచుకుని ముందర గట్టెక్కింది. రాధమట్టుకు గేలంతో చేపలు పట్టే కుర్రాడిని చూస్తూ నీళ్ళు ముంచడానికి దిగుతూ జారిపడింది. పాపం సరోజ, 'అయ్యో, అయ్యో!' అంటూ రాధ దగ్గరికి పరుగెత్తింది. అప్పుడే బడినుంచి వచ్చి చెరువు కట్టకు పరుగెత్తు కొచ్చిన నేను రాధ పడిపోవటం, సరోజ పక్కనుండటం చూశాను. సరోజే అలా పడతోసిందేమోనని అనుమానంతో గబగబవచ్చి సరోజ వీపు వంచి బాదాను. నేను పహిల్వానునేం కాదు. తోటి మగపిల్లలతో పోట్లాడితే చిత్తుగా ఓడి పోతాను. కానీ ఆడపిల్ల, వయస్సులో రెండేళ్లు చిన్నది అయిన సరోజని కొట్టడం ఏమంత కష్టం కాదు. పాపం, సరోజ ఏడుపు అంకించు కుంది. ఈ లోపున లేచిన రాధ నేను సరోజను కొట్టడం చూచింది. సరోజ ఏడుపుమాని, 'ఏరా, దాన్నట్టా బాదావెందుకు?' అడిగింది, తను పడ్డ సంగతి మరిచిపోయి. 'అది నిన్ను తోసేసిందిగా నీళ్ళలోకి' అన్నాను నేను.

'అబద్ధం! అది నన్ను పడేయలేదు. నేనే జారి పడ్డాను. అనవసరంగా దాన్ని కొట్టావు. అమ్మతో చెప్తానుండు' అని బెదిరించింది. పాపం, రాధ ఎంతో మంచిది! దాన్ని గురించి నేనెవరితో నన్నా పోట్లాడితే ఎంతో బాధపడేది. ఇంకెప్పుడూ అలా చేయనని చెప్పేదాకా మళ్లీ మాట్లాడేది కాదు.

రాధ పెద్దైనా నన్నంత ప్రేమగా చూసేది.

రాధకు పదహారేళ్ళు వచ్చాయి. అప్పుడు నాకు పద్దెనిమిదేళ్ళు. పదహారు సంవత్సరాలు వచ్చినా రాధకు పెళ్లిచేయలేదని అమ్మ, అమ్మమ్మ రోజూ నాన్నతో గంటల కొద్దీ ఉపన్యాసం ఇచ్చేవారు. నాన్నగారు కూడా ఏవో సంబంధాలు వెతుకుతూనే ఉన్నారు. ఆడపిల్లపెళ్ళి ఉన్నట్టుండి అయిపో తుందా? కట్నాలు, కానుకల విషయం వచ్చేసరికి వచ్చినవాళ్ళు వెళ్ళిపోయేవారు. అసలు కట్నం ఇవ్వకుండా పెళ్ళిచేయాలనే ఉద్దేశ్యం లేదు నాన్నకు. కానీ స్తోమతుకు తగినట్లుండాలి.

చివరికి నాన్నగారొక సంబంధం చూచి వచ్చారు. పెళ్లికొడుకుపేరు సుబ్రహ్మణ్యం. ఇరవై ఏళ్ళ వయస్సు. అతని తండ్రిపేరు జగన్మోహన రావు. లక్షల ఆస్తిపరుడు కాదు కాని మొత్తం మీద ఉన్నవాడే. నాన్నగారికీ, ఇంట్లో అందరికీ ఈ సంబంధమే నచ్చింది. కట్నాలూ అవీ మాట్లాడుకున్నారు. ఆ రోజే అమ్మా,అమ్మమ్మా నాన్నతో ఏమిటో చెబుతున్నారు.

3

"చూడండి–ఏలాగోలాగ మనమే సర్దుబాటు చేసుకోవాలిగాని, లేకపోతే, ఇంతమంచి సంబంధం వదులుకుంటే మళ్లీ వస్తుందంటారా? అసలు ఆడపిల్లకి పెళ్ళవటమే కష్టం." జానకమ్మ భర్తతో అంటున్నది.


"హన్నా! పదహారేళ్ల పిల్లకి పెళ్లిచేయకుండా ఇంట్లో ఉట్టే పెట్టుకున్నాడి కాలక, ఇంకా ఈ మాత్రం కట్నం కూడా ఇవ్వలేకుంటే—ఎవరన్నా వింటే నవ్విపోతారు. ఇవాళ కనక ఆరు వేలతో వదిలిపోతుంది. ఇంకో రెండేళ్ళు పోతే నిలువెత్తు బంగారమిచ్చినా ఇట్లాంటి సంబంధం దొరుకుతుందా? ఏ రెండవ పెళ్ళివాడికో తగిలెయ్యాలి. పిల్లొచ్చినప్పుడే వదిలించుకోకపోతే ఎట్లా?" ఇంట్లో ఆడపిల్ల ఉండటమే భారమనీ, ఎట్లాగో వదిలించుకోవాలనీ అన్నట్టుగా మాట్లాడుతోంది.

"సరే! ఈ కట్నం ఆరువేలే అయితే ఎలాగో అనుకోవచ్చు. పైగా ఓ మున్నూరు కానుకలు తక్కువ కాకుండా నగలు కూడా పెట్టాలట!" తన బాధ ఏ విధంగా వెలిబుచ్చుకోవాలో అర్థం కాని ఇంటిపెద్ద రామనాథయ్యగారన్నారు.

"చూడండి, మరి! ఈ నాడు మనం పెడ తాము; రేపు అబ్బాయి పెళ్లికి తీసుకుంటాము. అంతేగద మరి? మనకేం నష్టంలేదు. అబ్బాయి పెళ్లికి మనం కూడా తీసుకుంటాంగదా" అని గుర్తు చేసింది జానకమ్మ.

"హౌను, మరి! ఈ నాడు మనం రూపాయి పెడితే, అబ్బాయి పెళ్లికి పది రూపాయలు గుంజుతాంగానీ ఊరుకుంటామా?" కమలమ్మ వంత పాడింది.

రాధ పెళ్ళికంటే, ఈ అత్తా కోడళ్ల గొడవ భరించ శక్యంకాకుండా ఉంది రామనాథయ్య గారికి. ఇది తప్పించుకోవటానికైనా రాధకు పెళ్లి చేయటం తప్పనిసరి. పొలాలూ అవీ అమ్మేశారు.



ఎదమొగం, పెడమొగం చిత్రం—ప్రేమచంద్ర గోస్వామి (జైపూర్)




కండ్ల
అందానికి
రక్షణకు

దర్‌బార్ కాజల్
కాటుక (రిజిస్టర్డు)

తయారుచేయువారు :
రాంవీర్ కంపెని, బొంబాయి—4.



నాణ్యత మరియు పొదుపు
కుటుంబం అంతటికి



ఎంతో పొదుపు.
ఎంతో ఉల్లాసకరం!
ఈ పెద్ద సైజు
టాల్కు ప్రఖ్యాత
కాల్గేట్ శ్రేష్ఠత
కలిగివుంది.



ఎంతో సువాసన
ఎంతో కాలం
వస్తుంది! స్నానం
చేసాక—బయటకు వెళ్లే
ముందు హాయిగా ఈ
పౌడరు యథేచ్ఛగా
చల్లుకొన వచ్చు.



ఎంతో సుకుమారమైనది!
ఎంతో మెత్తనిది! కాల్గేట్
బహుళ విధోపయోగ
టాల్కును బేబి ఎంతో
ప్రేమిస్తుంది. సున్నిత
చర్మాలకు తగినది.




CAPT. 6.2 TEL

కాల్గేట్
బహుళ విధోపయోగ టాల్క్
అపురూపమైన పువ్వుల శాశ్వత సువాసనగలది!


# ప్రేమా—ద్వేషమూ

ఆరు వేల రూపాయలు—కట్నానికి సరిపడేట్టు వచ్చింది. కానీ, ఇంకా ముప్ఫయికాసుల బంగారమంటే దాదాపు రెండున్నర వేలయినా కావాలి. ఎట్లా? ఉన్న ఒక్క ఇల్లూ అమ్మేస్తే, పెళ్లయిన మర్నాటినుంచే తనూ, కుటుంబమూ వీధిలో నించోవాలి. ఇంట్లో భార్య, అత్తగారల పోరు అధికమైంది. తప్పని పరిస్థితులలో పెళ్లికొడుకు తండ్రి జగన్మోహన రావు దగ్గరికి వెళ్లారు. ప్రస్తుతం కట్నం డబ్బులో సగం మాత్రం ఇస్తాననీ, మిగిలింది తర్వాత ఇస్తాననీ చెప్పారు రామనాథయ్యగారు.

జగన్మోహనరావు అగ్గిమీద గుగ్గిలంలాగా మండిపడ్డాడు. "చాల్లేవయ్యా! మంచివంశం, పరువు ప్రతిష్ఠలకోసం పాకులాడేవాళ్లు గదా—అని పెళ్లికొప్పుకుంటే, ఇప్పుడీ బేరాలేమిటయ్యా? లేకపోతే పెళ్లి మానేస్తాం" అన్నాడాయన.


ముఖం వేలాడేసుకుని, ఇంటికి వచ్చిన భర్త ద్వారా సంగతి తెలుసుకుంది జానకమ్మ. తల్లి కమలమ్మతో సంప్రదించి, ఓ చక్కటి ఉపాయం చెప్పింది భర్తకు—"ప్రస్తుతం ఏవో గిల్టు నగలు పెట్టి పనికానిచ్చేస్తే, మళ్లీ పుట్టింటికి వచ్చినప్పుడు మంచివి చేయించవచ్చు" అని.

ఎట్లాగో రాధ పెళ్లి అయిపోయింది.

## 4

"ఐతే! అప్పుడావిధంగా అవసరార్థం పెట్టిన గిల్టు వాటిల్లోదేనంటారా ఈ నెక్లెసు? అదేదో సినిమా కథలోలాగా, అత్తారింటికెళ్లాక మీరాధని గిల్టు నగలని తెలిసి ఇంట్లోంచి వెళ్లగొట్టి ఉంటారు. అంతేకదూ!" కళ్యాణి చలాన్ని అడిగింది.

"కాదు, కళ్యాణీ! నీ ఊహ ఇంతవరకూ తార్కికంగా ఆలోచించగలిగావు. కానీ, నీకు మాత్రమేం తెలుస్తుంది? చెబుతాను, విను. బాగానే అయిందనిపించాము రాధ పెళ్లి. అత్తారింటికి కూడా వెళ్లిపోయింది. మరుసటి ఏడాదే నాకుకూడా పెళ్లిచేయాలని నిశ్చయించారు. మా రాధ మొగుడి పేరు సుదర్శనం. అతని స్నేహితుడు రమేష్ చెల్లెలు పేరు బాల. ఆ అమ్మాయే వధువు. పెళ్లికిఅంతా సిద్ధమైంది. అమ్మా, అమ్మమ్మా, నేనూ, నాన్నా అందరం పెళ్లికి తరలి వెళ్లాము. కట్నం అయిదువేలు, ఇరవై కాసులకు సరిపడే నగలు పెట్టాలని నిర్ణయాలు జరిగాయి. బాల అన్న రమేష్ పాపం అన్నీ సిద్ధం చేయించారు. కానీ సరీగా పెళ్లి లగ్నానికిముందరే వాళ్లు చేయించిన నగలు పోయాయి. ఎవరు కాజేశారో తెలియదు. గట్టిగా మాట్లాడినా, పోలీసు రిపోర్టు ఇచ్చినా, నానా గందరగోళం అవుతుంది. మగపెళ్లివారిని అవమానించినట్టనిపించితే పెళ్లిపోతారేమోనని భయం. మళ్లీ



శంకర మఠం (బెంగుళూరు) (కె. ఎస్. సోమసుందర్ బెంగుళూరు-19)

ఆ పిల్లకిక పెళ్ళికాదు. ఏం చేయాలో అర్థంకాని రమేష్ ఎట్టాగోఅట్టా పెళ్ళి అయిపోనివ్వమని బతిమాలాడు.

5

"అయ్యా! ఈ పెళ్ళి ఎలాగో కానీయండి. ఇదైపోతే తర్వాత ఎట్లాగైనాసరే మీ బంగారం ముట్టజెబుతాం!" పెళ్ళికొడుకు బావమరిది రమేష్ బతిమాలుకుంటున్నాడు.

"వీల్లేదు. పెళ్ళినాడు పెట్టలేనిది తర్వాత ఇస్తారా? అప్పుడు మాత్రం ఎక్కడినుంచి తేగలరు?" కమలమ్మ, జానకమ్మ గోలగా అరుస్తున్నారు. పాపం వాళ్ళకు రాధ పెళ్ళినాటి సంగతులేం గుర్తులేవేమో! లేకపోతే ఇప్పుడు తమది పైచేయిగదా అనే అహంభావం కావచ్చు. రమేష్ పరిస్థితి తెలుసుకునే వివేకం వాళ్ళలో లేదిప్పుడు.

"ఇప్పుడు మేంమాత్రం ఏంచేస్తాం, అత్తగారూ? తర్వాత తప్పకుండా ఇచ్చేస్తాం?" ఇంక లచగలిగింది కూడా ఆ మాటే అన్నట్లుగా అన్నాడు రమేష్. ఇతను ప్రాధేయపడే విధం చూస్తుంటే వాళ్లకు మరీ చెట్టుఎక్కేయ బుద్ధిపుడుతున్నట్టుంది. ఎంతమాత్రం చలించనుకూడా చలించటం లేదు.

"ఇదుగో, ఇటుచూడు, రమేష్!" కమలమ్మగారు, జానకమ్మగారు ఏమిటోనని అటుచూచారు.

రాధభర్త, రమేష్ స్నేహితుడు సుదర్శనం పిలిచాడు రమేష్‌ను.

"ప్రస్తుతానికి మా రాధ నగలు ఇస్తాం. ఇవి పెట్టి పెళ్ళిచేయండి. మీరు కొత్తనగలు చేయించినప్పుడు ఇవి తీసుకుని అవి ఇచ్చేయవచ్చు." సుదర్శనం గంభీరంగా చెప్పాడు.

*'ఆహా! ఎటువంటి స్నేహితుడు!'* అనుకున్నారు పెళ్ళికివచ్చినవారంతా.

కమలమ్మ, జానకమ్మ స్థాణువుల్లా అయిపోయారు. తాము రాధకు పెట్టిన నగలు, పెళ్ళి సమయంలో. అవే. అంటే అవి గిల్టు నగలన్నమాట. ఇప్పుడు కొత్తపెళ్ళికూతురి ద్వారా ఆ నగలు మళ్ళీ తమ దగ్గరకే వస్తాయన్నమాట. వాళ్ళకుసుదర్శనంపైన అంతులేని కోపంవచ్చింది. రాధ నగలపైన ఆమె భర్తగా అతనికధికారం ఉండచ్చు. కానీ, ఇప్పుడు తనకు వచ్చే నగలను చెడగొట్టి ఈ దరిద్రపు గిల్టు నగలు వచ్చేవిధంగా చేస్తాడా ఇతను!

"అబ్బాయ్! రాధకి పెళ్ళిసమయంలో పెట్టిన నగలు నువ్విట్టా ఎవరికో ఇప్పించడం మంచిది కాదు." కోపం తమాయించుకొని చెప్పారు.

"కానీ, అది — నాకు సోదరివంటి అమాయకురాలి జీవితాన్ని దిద్దగలుగుతున్నప్పుడు *తప్పేముంది? అదీకాక అవసరానికేకదా వీటివి*నియోగిస్తున్నది!" సుదర్శనం జవాబుచెప్పాడు, సమర్థించుకొంటూ.



## శుభవార్త

కడుపులో నొప్పి లేక పుండు, తలనొప్పులతో దీర్ఘకాలమునుండి బాధపడువారికి ప్రత్యేక చికిత్స. నెలరోజులలో గుణమునిచ్చును. ఆపరేషన్ అక్కరలేదు. నాడీపరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. సంవత్సరాలతరబడి బాధపడుచూ లేక అర్థముకాని మొండి వ్యాధులు—పక్షవాతము, చర్మవాతము, గుండెజబ్బులు, పిచ్చి, దగ్గు, అపస్మారము, పాండు, స్త్రీరోగములు, మూత్రవ్యాధులు, గ్రంధులు, పండ్ల జబ్బులు, కళ్లజబ్బులు, రక్తపోటు, ఊబగా పెరుగుట, చిక్కిపోవుట, అన్నిరకముల మేహ జబ్బులు, నరాల బలహీనత మొదలైన వ్యాధులకు నమ్మకమైన చికిత్సకులు డాక్టర్. ఎన్ ఎస్. రావుగారు ప్రతినెల ఈ క్రిందివిధముగా బసచేయుదురు. ఉ. 7 గం. నుంచి సా. 3 గం.వరకు. సంప్రతించవచ్చును.

1 వ తేదీ: తిరుపతి: బాలాజీలాడ్జి, 2 వ తేదీ: చిత్తూరు: ఓరియంటల్ లాడ్జి, 3, 4 తేదీలు: బెంగుళూరు: న్యూ మైసూర్ కేఫ్, కెంపగౌడ రోడ్, 5 వ తేది: హిందూపూరు: నజుండేశ్వరి రిటైరింగ్ రూమ్సు 6 వ తేది: అనంతపురం: శాంతినివాస్ రిటైరింగ్ రూమ్సు, 7 వ తేది కడప: మైసూర్ మాడరన్ కేఫ్. 8 వ తేదీ: బళ్ళారి: గార్డెన్ హోటల్. 9 వ తేదీ: ఆదోని,మద్రాస్ కేఫ్. 10 వ తేదీ: కర్నూలు: ఉడ్‌లాండ్స్ హోటల్. 11 వ తేదీ నుండినెలాఖరు వరకు హెడ్ ఆఫీసు, హైదరాబాద్.

పరీక్ష ఫీజు రు. 5 లు. మందుకు వేరే డబ్బు తెచ్చుకొంటే, వెంటనే మందు తీసుకొనవచ్చును.
రావూస్ ప్రోడక్ట్సు, ఏ.జి.కాలనీ, ప్లాట్ నెం. 93, ఆనందనగర్, హైదరాబాద్ 4.

SWASTIK



## పెద్దలకు మాత్రమే!!

దాంపత్య జీవితంలోని బలహీనత గూర్చి మీరు చింతపడవద్దు

## జీవన స్పెషల్



రుచియైన ఆయుర్వేద టానిక్, ఉత్తమ గుణములు కలది. కోల్పోయిన శక్తిని చేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయంచేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యౌవనులుగా నుందురు.

**ఎక్కువ ఫలితానికి:**

పాలు వాడటం మంచిది — కావలసినంత దేహ వ్యాయామము చేయవలెను—గ్రుడ్లు వాడరాదు.
**ముఖ్యగమనిక:** జీవనస్పెషల్ మీదేహాన్నితొందరగా పోషించు శక్తిగలది కాబట్టి మూడు వారములు సేవించిన తర్వాత ఒక వారంరోజులు మానివేయుట చాల అవసరం. లేనియెడల లావైపోదురు. లేక దాంపత్యవాంఛ అధికమగును. ఆరోగ్యం, బలంచేకూరిన వెంటనే మానివేయవలెను. ఆరోగ్యవంతులు, పెళ్ళికానివారు "జీవన స్పెషల్" ఉపయోగించరాదు. 450 గ్రాములప్యాకింగ్‌లో లభించును. ధర రు. 10— ప్యాకింగ్ & పోస్టేజి అదనం. సగం ధర ముందుగాపంపవలెను. మిగత ధరకు వి. పి. పి. ద్వారా పంపబడును. విదేశ మరియు మిలిటరీ ఆర్డర్లతో పాటు రు. 13 — పంపవలెను. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

*Orders to:* **Jeevamritham Oushadha Sala,**
**CALICUT-1. (S. India)**
*Chief Physician: Dr. K. N. RAMDASS* **Phone: 3607 & 2419**


# ప్రేమా—ద్వేషమూ

కమలమ్మ జానకమ్మను అవతలకు లాక్కుపోయింది! "అమ్మాయీ, మన మిప్పు డెక్కువ మాట్లాడితే అసలు రహస్యం బయటపడచ్చు. అప్పుడు మళ్లీ మనకే నష్టం. అసలంతా ఈ దగుల్బాజీగాడి మూలానేగద? అంతా తర్వాత చూద్దాం పద" అన్నది. తేలుకుట్టిన దొంగలు ఇంకేం మాట్లాడగలరు?

"ఓ భజంత్రీలూ! మేళాలు గట్టిగా వాయించండి." ఎవరో పురమాయిస్తున్నారు. రమేష్ ముఖం సంతోషంతో నిండిపోయింది. పెళ్లి పందిరి కలకల్లాడింది. అందరి హృదయాలూ ఆనందంతో నిండిపోయాయి. కమలమ్మ, జానకమ్మ పైకి ఎంత సంతోషంగా కనపడ్డా లోపల మాత్రం మండిపడుతున్నారు.

## 6

శత్రువులను హింసించిఅయినా నిజాన్ని కక్కించటం రాజనీతిట. బాలను ఎన్ని బాధలైనాపెట్టి తమ నగల నష్టాన్ని పూడ్చుకోవటం జానకమ్మ, కమలమ్మల నీతి.

పాపం, బాల కాపరానికి వచ్చాక సుఖమెరగదు. ఆ అమ్మాయి తెచ్చిన గిల్టునగలను కూడా ఎప్పుడూ పెట్టుకోనివ్వలేదు. వాటినలాగే అలమారులో పడేశారు ఓమూల.

ఉదయం లేచింది మొదలు రాత్రి వరకూ అన్ని పనులూ బాలచేయవలసిందే. ఇంత చేసినా తృప్తిలేదు. ప్రతి పనికీ వంకలే. కడుపునిండా తిండికూడా పెట్టేవారు కాదు. చలంతోమాట్లాడనిచ్చేవారు కాదు. అయినా ఎంతో ఓర్పుగా మెలిగేది బాల. దేనికీ ఎదురుచెప్పేది కాదు. దానితో వాళ్లింకా పగబట్టి రెచ్చిపోయేవారు.

చలంతో అనేవారు—"నాయనా! ఇట్లా చేస్తేగానీ మీ ఆవిడ మంచి నగలు తీసుకురాదు. మంచి నగలు తీసుకురాగానే మన రాధకి పెట్టచ్చు"— అని. ప్రత్యేకించి చలానికి బాలపైన కోపంగానీ, ప్రేమగానీ లేవు. కానీ తల్లీ, అమ్మమ్మా—తన చెల్లెలేదో కష్టపడిపోతూందనీ, అందుకు బాలే కారణమనీ చెప్పటంతో ఒక విధమైన పగ ఏర్పడింది. చెల్లెలిమీద ప్రేమ భార్యపై ద్వేషంగా మారింది.

ఎడతెగని శ్రమలతో బాల ఆరోగ్యం చెడిపోయింది. బాగా బలహీనమైపోయింది. మంచం మీదనుంచి లేవలేని పరిస్థితి ఏర్పడింది. డబ్బు దండగ అని మందుకూడా ఇప్పించలేదు. ఈ పరిస్థితిలో కూడా చలం బాలను చూడటానికి— అతనుగానీ; తల్లీ, అమ్మమ్మాగానీ ఒప్పుకోలేదు.

ఆ సమయంలోనే రాధ పుట్టింటికి వచ్చింది. బాలనుచూచి, ఆ పరిస్థితికి ఆశ్చర్యపోయింది. అన్నయ్యదగ్గరకు పరుగెత్తుకువచ్చి పిలిచింది—



నింగికి నిచ్చెనలు ఫోటో—భరద్వాజ (మద్రాసు -18)

"అన్నయ్యా! వదిన నిన్నే కలవరిస్తోంది. ఒక మాటు వచ్చిచూడు" అని.

"నీకు తెలీదు, రాధా! నేనుకూడా దానితో మాటాడను. అది పెళ్ళినగలు గిల్టువి తెచ్చింది. మనం మాటాడకపోతే, అదే దారికొస్తుంది. అప్పటిదాకా నేను దానిముఖం చూడదలుచుకో లేదు." ఏదో పెద్ద ఘనకార్యం చేస్తున్నవాడిలాగ చెప్పాడు చలం.

రాధకు అంతా అర్థమయింది. దీనికంతటికీ కారణమేమిటో ఊహించుకోగలిగింది.

"అన్నయ్యా! నువ్వింత మూర్ఖుడవవుతా వనుకోలేదు. అమ్మా, అమ్మమ్మా కలిసి నీ మనస్సు విరిచేశారన్నమాట! వెధవ నగలకోసం విలువకట్ట లేని మంచితనం మూర్తీభవించిన బాల వదినని ఇన్ని కష్టాల పాలుచేసిన నువ్వు నిజంగా క్షమార్హు డివి కాదు." రాధ చలాన్ని నిందించింది.

"అదికాదు, రాధా! మన ఇంటి పరిస్థితులు నీకు తెలుసుగా? ఇప్పుడు బాల బంగారం నగలే తెస్తే, వాటిని నీకు పెళ్ళిలో పెట్టిన గిల్టునగలు తీసుకుని ఇవ్వచ్చుగదా అన్నారు, అమ్మా అమ్మ మ్మాను." చలం మాటకు రాధకు కోపమెక్కు వైంది. వెంటనే అన్నది: "అన్నయ్యా! నిజంగా నీదింత మట్టిబుర్ర ఐపోయిందేం? నావి గిల్టు నగలైనా, బంగారపువైనా నా దగ్గర అసలు లేవుగదా? నేనేదో కష్టపడిపోతున్నానని ఊహించు కుని వదిన నింత క్రూరంగా చూచావే? అన్నయ్యా, నువ్వింత రాక్షసుడిలా ప్రవర్తించ డానికి కారణం వదిన బంగారు నగలు తేలేదనే కదూ? ఇంకో నిజం చెబుతున్నా, విను. బాల వదిన తెచ్చినవి గిల్టు నగలుకావు. అసలైన బంగారపువే. నా భర్త నీలాంటి మూర్ఖుడు, అవివేకి కాదు కనుక, నేను జరిగిన విషయం చెప్పగానే, తన తండ్రికి తెలీకుండా మంచి నగలు చేయించారు. అవే పెళ్ళిసమయంలో బాల వదిన కివ్వటం జరిగింది."

రాధ చెప్పేది వింటుంటే చలానికి కళ్ళు తిరిగినట్లయింది. ఇదంతా వింటున్న జానకమ్మ, కమలమ్మ గుబగబా అలమారు దగ్గరికి పరుగె త్తారు. చలం ఇంకేం ఆలోచించకుండా బాల ఉన్న గదిలోకి పరుగెత్తాడు. అప్పటికే బాల పరిస్థితి మించిపోయింది. చలం ఒడిలో ఆఖరి శ్వాస విడిచింది.

"హానీ! నిజమే. అసలు బంగారమే. పాపం పిచ్చిపిల్ల! అనవసరంగా కష్టపడిపోయింది!" అనుకుంటూ వస్తున్న జానకమ్మ, కమలమ్మ విశ్చేష్టులై నిలబడ్డారు.

"ఇదిగో, అల్లుడొచ్చాడు. బాలని పుట్టింటికి తీసుకెళ్ళి కొత్తనగలు పెట్టి పంపిస్తాడట" అంటూ రమేష్‌ను వెంటబెట్టుకొస్తున్న రామ నాథయ్యగారు గుమ్మంలోనే ఆగిపోయారు.

"వదినా!" అంటూ గట్టిగా అరిచింది రాధ.

## 7

"కళ్యాణీ, చేసుకున్న భార్యమీద మమకారంతో ఆమె గిల్టు నగలే తెచ్చినా తండ్రికి తెలీకుండా మంచివి చేయించి ఆదరించగలిగాడు సుదర్శనం బావ. స్వార్థపరుల చెప్పుడుమాటలు విని భార్య మరణానికి కారణమయ్యాను నేను. నేనొక రాక్షసుణ్ణి, నన్ను దేవుడైనా క్షమించలేడు. నేనింత మానవత్వంలేని మృగాన్నని తెలిస్తే వివరించు కొంటావేమోనని చెప్పలేదు, కళ్యాణీ!" చలం ఆగాడు.

ఆతన్నిక మాట్లాడనివ్వకుండా, "కాదు. మీరు నిజంగా అమాయకులు. పసిపాప మనస్తత్వం మీది. స్వార్థపరులైన మీ అమ్మా, అమ్మమ్మా ఆడించిన నాటకంలో మీరు కీలుబొమ్మలు మాత్రమే. నా భర్త అమాయకుడని గర్వంగా చెప్పుకోగలను నేను" అంది కళ్యాణి, చలం చేయి నిమురుతూ.

చలం కళ్ళలో రెండు నీటిబొట్లు మెరిశాయి వెన్నెల కాంతిలో. ★